రోగులకు సమర్థవంతమైన సేవలు అందించాలి

- బయోమెట్రిక్‌తో వైద్యులు, సిబ్బంది హాజరు నమోదు
- సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీజ

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీజ

ఖమ్మం సిటీ, నవంబర్ 5 : జిల్లాలో ప్రభుత్వ వైద్య విభాగం ద్వారా రోగులకు సమర్థవంతమైన సేవలు అందాలని, ఆ దిశగా జిల్లాలో కార్యక్రమాలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పీ శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వైద్యరోగ్యశాఖ అధికారులతో సమీక్షా నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 26 పీహెచ్‌సీలు 4 అర్బన్ పీహెచ్‌సీలు అందుబాటులో ఉన్నా మండల వివరాలతో బోర్డులను రేపటివరకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వైద్యరోగ్యశాఖ పట్ల జిల్లా యంత్రాంగం ప్రత్యేకశ్రద్ధ చేపట్టిందని, ఎక్కడ చిన్న పొరపాట్లు జరిగిన కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మెడికల్ ఎస్టాబ్లిషేమెంట్ యాక్టు ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసి, రిజిస్ట్రేషన్, రెన్యూవల్, సౌకర్యాలు పరిశీలన చేసి ఈ నెల చివరినాటికి నివేదిక సమర్పించాలన్నారు. ప్రతి పీహెచ్‌సీలో బయోమెట్రిక్ అటెండెన్స్ ద్వారా వైద్యులు, సిబ్బంది హాజరు నమోదు చేయాలని, పీహెచ్‌సీలవారీగా సిబ్బంది, హాజరు వివరాలను సమర్పించాలన్నారు. టీబీ కేసుల గుర్తింపు, వారికి అవసరమైన చికిత్స అందించడం, మొదలగు కార్యక్రమాలు పక్కాగా చేయాలన్నారు. ప్రతి గర్భిణీ ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్ చేయించి వారికి టీకాలు పూర్తిస్థాయిలో అందేవిధంగా చూడాలన్నారు. హైరిస్కు ప్రెగ్నెన్సీ కేసుల ప్లానింగ్ పక్కాగా జరిగే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలో డిసెంబర్ నుంచి మార్చి వరకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి విద్యార్థి హెల్త్ ప్రొఫైల్‌ను తయారు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ బీ కళావతిబాయి, టీబీ అధికారి డాక్టర్ వీ సుబ్బారావు, వైద్యులు సైదులు, వైద్యారోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

రఘునాథపాలెం, నవంబర్ 5 : కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మండిపడ్డారు. మంగళవారం మండల పరిధి పువ్వాడ ఉదయ్‌నగర్‌లో జరిగిన ఆ పార్టీ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. హామీల అమలు కోసం పార్టీ శ్రేణులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, మండల కార్యదర్శి ఎస్ నవీన్‌రెడ్డి, నాయకులు షేక్ రహీం, మంగా, కుమార్, ప్రజాకవి దేవేంద్ర, మీరా, చింతల రమేశ్, లక్ష్మీనారాయణ, బండారు యాకయ్య, నరేశ్, రాంబాబు పాల్గొన్నారు.

అబాకస్‌లో విన్‌ఫీల్డ్ విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్5 : నగరంలోని విన్‌ఫీల్డ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అబాకస్ చాంపియన్‌గా, రన్నరప్‌గా నిలిచారని స్కూల్ డైరెక్టర్స్ మన్నె కిషోర్‌కుమార్, గద్దె పుల్లారావు తెలిపారు. యూసీఎమ్ సంస్థ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలో జెనిత్‌రెడ్డి, హేమంత్‌సాయి ట్రోఫీలను సాధించి, న్యూఢిల్లీలో జరిగే జాతీయ అబాకస్ పోటీలకు అర్హత సాధించారన్నారు. విద్యార్థులను డైరెక్టర్ పోలవరపు శ్రీకాంత్, ఉపాధ్యాయులు అభినందించారు.

పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

సత్తుపల్లిటౌన్, నవంబర్ 5: అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండలంలోని చెరుకుపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చెరుకుపల్లిలో 30 సంవత్సరాలుగా సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మహిళా సమాఖ్య నాయకులు తాటి కుమారి, గడ్డం రాజులు, తాటి రాజులు, తాటి చిన్నవీరభద్రం, నాగేంద్ర, రాజమ్మ, తిరుపతమ్మ, గడ్డం లక్ష్మి, కూరం మహేష్, మహాలక్ష్మి, చంటి, శ్రావణి పాల్గొన్నారు.

'మిస్ట్'లో 'క్యూస్పైడర్' ప్రాంగణ నియామకాలు

సత్తుపల్లిటౌన్, నవంబర్ 5: స్థానిక మదర్‌థెరిస్సా అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో క్యూస్పైడర్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు సోమ, మంగళవారాల్లో నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలిపారు. రెండు రోజుల పాటు జరిగిన ఇంటర్వ్యూలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న అన్ని విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు. బెంగుళూరు నుంచి వచ్చిన కంపెనీ హెచ్‌ఆర్‌పీలు రిటన్‌టెస్ట్, గ్రూప్ డిస్కషన్ ద్వారా ప్రతిభ కనబరిచిన 30 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5.5 లక్షల వార్షిక వేతనంతో ఎంపిక చేశారు. ఉద్యోగం సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, ఇంజినీరింగ్ డాక్టర్ జాకీర్‌హుస్సేన్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎంవీ రామచంద్రరావు, ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ టీ రాఘవరాజు, వివిధ విభాగాల అధిపతులు అభినందించారు.

రాష్ట్రంలో ఆదర్శ డిపోగా సత్తుపల్లి

సత్తుపల్లి, నవంబర్ 5: రాష్ట్రంలోని అన్ని డిపోలకు సత్తుపల్లి డిపో ఆదర్శంగా నిలిచిందని ఖమ్మం రీజనల్ మేనేజర్ సరిరాం అన్నారు. మంగళవారం సత్తుపల్లి డిపోలో జరిగిన ఉత్తమ డిపో సన్మాన కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. నిబద్ధత, క్రమశిక్షణతోనే ఉత్తమ డిపో సాధించడం సాధ్యమైందన్నారు. ప్రతిఒక్కరూ క్రమశిక్షణతో పనిచేసుకొంటూ వెళ్తే ఎలాంటి విజయాలైనా సాధించవచ్చన్నారు. రెండేళ్లుగా ఉత్తమ డిపో అవార్డు అందుకోవడం సామాన్య విషయం కాదని, దీనికి ఎంతో కృషి, పట్టుదల అవసరమన్నారు. డిపోకు వచ్చిన రూ.3 లక్షల క్యాష్ అవార్డుతో ఉద్యోగులందరికీ బహుమతులు అందజేశారు. రెండు పర్యాయాలు ఉత్తమ డిపో అవార్డు సాధించేందుకు కృషి చేసిన డీఎం రాజ్యలక్ష్మిని అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ ఎంవో పవిత్ర, డిప్యూటీ ఆర్ఎం మెకానిక్ భవానీప్రసాద్, మధిర, ఖమ్మం, కొత్తగూడెం, మణుగూరు డిపో మేనేజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సింగరేణి సెక్యూరిటీ సిబ్బందికి ఆర్థికసాయం

సత్తుపల్లిటౌన్, నవంబర్ 5: సత్తుపల్లిలోని జలగం వెంగళరావు సింగరేణి ఉపరితల గనుల్లో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది తమతో పాటు, ప్రైవేటు సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తున్న పాలకుర్తి సుందరరావు రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకొని అధికారులు సమకూర్చిన రూ.38 వేలను సీనియర్ ఇన్‌స్పెక్టర్ అజముద్దీన్‌ఖాన్ కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ శాఖలో ఎవరికి ఇబ్బంది కలిగిన ఆర్థికంగా తోడుంటామని అన్నారు. కార్యక్రమంలో రిటైర్డు జమేదార్ దేవదానం, విజేందర్, మల్లేశ్, సీనియర్ సెక్యూరిటీ సిబ్బంది కనకయ్య, జోసెఫ్, నారాయణ, ఆయాజ్, మోహన్‌రావు, సుభాని, సురేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, GANDI KOMARIAH CHANGED MY NAME AS GANDI KOMARAIAH S/O, GANDI NARASAIAH R/O. QNO. NB-250, WRITER BASTHI, KOTHAGUDEM, BHADRADRI KOTHAGUDEM DISTRICT - 507101, TG..
KMM

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్మెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.
NT-338783

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

భక్తిశ్రద్ధలతో 'నాగులచవితి'

భక్తులతో కిక్కిరిసిన శైవ క్షేత్రాలు

రఘునాథపాలెం: పాండురంగాపురంలో పుట్టలో పాలు పోస్తున్న భక్తులు, కూసుమంచి: శివాలయంలో.., బోనకల్లు: పూజలు నిర్వహిస్తున్న మహిళలు

రఘునాథపాలెం/ బోనకల్లు/ మధిర/ కూసుమంచి / పెనుబల్లి/ సత్తుపల్లి టౌన్ / వైరా రూరల్, నవంబర్ 5: నాగులచవితి పండుగను జిల్లా ప్రజలు మంగళవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కార్తీక మాసం ప్రారంభం కావడంతో ఆలయాల వద్ద భక్తులు పోటెత్తి క న్పించారు. ఈ సందర్భంగా జిల్లాలోని శైవ క్షేత్రాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు వేకువజామునే నిద్రలేచి తలంటు స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి ఆలయాలకు చేరుకున్నారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. ఆలయాల్లో ఉన్న పుట్టలకు పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. సంతానం కోరుకునే భక్తులు వేకువజామునే పుట్టకు నీళ్లు పోశారు. ప్రత్యేక నైవేద్యాలను తయారు చేసి తీసుకొచ్చి నాగేంద్రుడికి సమర్పించారు. ఖమ్మం పాండురంగాపురంలో శ్రీరామలింగేశ్వర ఆలయంలో తెల్లవారుజామున నుంచే భక్తులతో రద్దీగా కన్పించింది. రఘునాథపాలెం వద్ద నాగేంద్రమ్మతల్లి ఆలయానికీ భక్తులు పోటెత్తారు. ఖానాపురం శ్రీఅభయ వెంకటేశ్వర స్వామి ఆలయంలోని పుట్ట వద్దకు మహిళలు, అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. బోనకల్లులో సుబ్రహ్మణ్యస్వామికి మహిళలు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. మధిర శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలోని శ్రీఅభయ నాగేంద్రస్వామికి పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. కూసుమంచిలో శివాలయం, జీళ్లచెరువు వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు పోటెత్తారు.

మధిర: నాగేంద్రస్వామికి పూజలు చేస్తున్న భక్తులు, సత్తుపల్లి టౌన్: పుట్టల వద్ద పూజలు చేస్తున్న భక్తులు, వైరా రూరల్: చిన్నారికి చెవి పోగులు కుడుతున్న దృశ్యం

- సేకరించిన వివరాలను నిర్ణీత ఫారంలో పొందుపర్చాలి
- ఏ రోజు వివరాలను ఆ రోజే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి
- మధిర, ఎర్రుపాలెం పర్యటనలో ఆర్డీవో నర్సింహారావు

సమగ్ర కుటుంబ సర్వేలో.. జాగ్రత్తలు పాటించాలి

మధిర: స్టిక్కరింగ్‌ను పరిశీలిస్తున్న ఖమ్మం ఆర్డీవో

మధిర/ మధిర రూరల్/ ఎర్రుపాలెం/ బోనకల్లు/ ముదిగొండ, నవంబర్ 5: సమగ్ర ఇంటింటి కుటుంపబ సర్వే లో అధికారులు, ఎన్యూమరేటర్లు తగిన జాగ్రత్తలు పాటించాలని ఖమ్మం ఆర్డీవో గరిడి నర్సింహారావు ఆదేశించారు. సేకరించిన వివరాలను నిర్ణీత ఫారంలో పొందుపర్చాలని సూచించారు. మధిర పట్టణంతోపాటు మధిర, ఎర్రుపాలెం, బోనకల్లు మండలాల్లో మంగళవారం పర్యటించిన ఆయన.. కుటుంబ సర్వే కోసం స్టిక్కరింగ్ చేసిన ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ.. ఎన్యూమరేటర్లం దరూ తప్పనిసరిగా వారికి కేటాయించిన ఇళ్లను సర్వే చేయాలని, ఏ రోజు సేకరించిన వివరాలను అదే రోజున ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. సూపర్‌వైజర్లు కూడా ఈ సర్వే ను పర్యవేక్షించాలని, ఎన్యూమరేటర్ల సందేహాలను నివృ త్తి చేయాలని ఆదేశించారు. సర్వేపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. అధికారులు ఏ.శ్రీనివాస్, రాచకొండ రాంబాబు, సంపత్‌కుమార్, వెంకటేశ్వర్లు, శాస్త్రి, ఎం.ఉషాశారద, రవి, అనిశెట్టి పున్నం చందర్, రమావత్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు. ముదిగొండ మండలంలో పర్యటించిన స్థానిక తహసీల్దార్ సునీతా ఎలిజిబెత్.. అక్కడ స్టిక్కరింగ్ చేసిన ఇళ్లను పరిశీలించారు. సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే, ఇంట్లో ఒక్కరైనా ఉండి సర్వేకు సహకరించాలని, సంబంధిత పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఆర్ఐ ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

వైరాటౌన్, నవంబర్ 5: ఈ నెల 4న ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాస్థాయి ఎఫ్‌జీఎఫ్ పాఠశాల స్థాయి క్రీడా పోటీల్లో ఏన్కూరు గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అండర్-14, అండర్-17లో ప్రథమ, ద్వితీయ స్థానాలకు కైవసం చేసుకున్నారు. అండర్-14లో 400 మీటర్ల పరుగు పందెంలో మహాదీప్ ప్రథమ, 100 మీటర్ల పరుగు పందెంలో నరేశ్ ద్వితీయ, షాట్‌పుట్‌లో చందులాల్, నరేశ్ ప్రథమ, ద్వితీయ, 600 మీటర్ల పరుగు పందెంలో విజయ్ ద్వితీయ, హార్డిల్స్‌లో వరుణ్‌చౌహాన్ ద్వితీయ, అండర్-17 జావెలిన్ త్రోలో శరత్ ప్రథమ, షాట్‌పుట్‌లో రోహిత్ ప్రథమ స్థానం సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డి, ఏటీపీ సునీల్, వేమురాజు, పీఈటీ వీరయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

'విజయ'లో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్

కొణిజర్ల, నవంబర్ 5: మండలంలోని తనికెళ్ల విజయ ఇంజినీరింగ్ కళాశాలలో క్యూస్పైడర్స్ సొల్యూషన్స్ బెంగుళూరు ఆన్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను బుధవారం నిర్వహించారు. మొత్తం 60 మంది విద్యార్థులు అర్హత సాధించారు. హెచ్‌ఆర్ హెడ్ ప్రతిభ ఉగాజి మాట్లాడుతూ క్యూ స్పైడర్స్ సొల్యూషన్స్ అనేది ప్రపంచంలోని అతిపెద్ద సాంకేతిక శిక్షణా కేంద్రమని, 14 రాష్ట్రాల్లో 52 కేంద్రాలు, ప్రస్తుతం భారతదేశం అంతా 4,180కు పైగా సాఫ్టవేర్ కంపెనీలతో టైఅప్ చేయబడిందన్నారు. ఉద్యోగం పొందిన విద్యార్థులను కళాశాల వైస్ చైర్‌పర్సన్ వీ విజయలక్ష్మీ, కళాశాల డ్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ డైరెక్టర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అయేషాతరుణం, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ చిన్నయ్య, డీన్ డాక్టర్ డీ శ్రీనివాసరావు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్ ఫరీద్‌బాబు, వివిధ విభాగాల అధిపతులు అభినందించారు.

వార్డు కౌన్సిలర్‌కు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

మధిర, నవంబర్ 5: మధిర మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ యన్నంశెట్టి అప్పారావు ఇటీవల శస్త్రచికిత్స చేయించుకోగా.. బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ నాయకులు మొండితోక జయాకర్, రంగిశెట్టి కోటేశ్వరారావు, కొతారి రాఘవరావు, గద్దల స్వామి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మధిర, నవంబర్ 5: మధిర మార్కెట్ యార్డులో గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ సీహెచ్ శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో రైతులు పండించిన దొడ్డు ధాన్యాన్ని మధిర మార్కెట్ యార్డులో సమాఖ్యల ద్వారా కొనుగోలు చేస్తామని అన్నారు. తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు, ఎస్సై సంధ్య, ఎంపీడీవో బీ.వెంకటేశ్వర్లు, ఎంపీవో టీవీఎల్ఎన్ శాస్త్రి, సీసీ రమాదేవి, శాంతి, మున్ని పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంజేపీ విద్యార్థుల ఎంపిక

మధిర రూరల్, నవంబర్ 5: మండలంలోని కృష్ణాపురం మహాత్మా జ్యోతీబా పూలే బాలుర పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఎస్.ఉత్తేజ్, వీ.భార్గవ్, సీహెచ్.గణేశ్, జీ.శ్రీహర్ష అండర్ 14, అండర్ 17 రగ్బీ విభాగాల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎస్‌వోఎఫ్ సెక్రటరీ నర్సింహామూర్తి మంగళవారం తెలిపారు. ఈ నెల 3 నుంచి 10 వరకు మేడ్చల్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో వీరు పాల్గొననున్నట్లు చెప్పారు.

మహిళ మెడలో గొలుసు చోరీకి యత్నం

మధిర, నవంబర్ 5: ఓ మహిళ మెడలో నుంచి గొలుసు చోరీకి యత్నించిన ఘటన మంగళవారం రాత్రి మధిర పట్టణంలో చోటు చేసుకుంది. పట్టణంలోని రాయపట్నం సెంటర్‌లో ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రాంతం నుంచి ద్విచక్రవాహనంపై ఇరువురు వ్యక్తులు వచ్చి మసీదు ప్రాంతంలో రోడ్డుపై వెళ్తున్న రజియాబేగంను మోటార్‌సైకిల్‌తో ఢీకొట్టడంతో ఆమె కిందపడిపోయింది. వెంటనే ఆమె మెడలో గొలుసును లాగేందుకు ప్రయత్నించగా ఆమె పట్టుకోవడంతో తెగిపోయింది. ఆమె చేతిలో ఉన్న సెల్‌ఫోన్ తీసుకునేందుకు ప్రయత్నించడంతో చూసిన స్థానికులు అక్కడి రావడంతో వారు అక్కడి నుంచి పరారయ్యారు. విషయం తెలుసుకున్న పట్టణ ఎస్సై సంధ్య సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

'17న రెండో ఏఎన్ఎంల మహాసభ'

బోనకల్లు/వైరా టౌన్, నవంబర్ 5: ఈ నెల 17న రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరిగే తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ రెండో ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తోట రామాంజనేయులు, జిల్లా అధ్యక్షురాలు తమ్మారపు జయమ్మ కోరారు. బోనకల్లు పీహెచ్‌సీ ప్రాంగణంలో, వైరాలో మహాసభల పోస్టర్‌ను మంగళవారం వేర్వేరుగా ఆవిష్కరించి మాట్లాడారు. 17 ఏళ్లుగా రెండో ఏఎన్ఎంలుగా పనిచేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు.

బనిగండ్లపాడు పీహెచ్‌సీలో ఆశా డే కార్యక్రమం

ఎర్రుపాలెం, నవంబర్ 5: మండలంలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు డాక్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. దీనిలో భాగంగా డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ.. శిశు సంరక్షణలో భాగంగా 12 వారాల లోపు గర్భిణులను గుర్తించి వారిని రిజిస్ట్రేషన్ చేయించాలని సూచించార. సరైన సమయంలో వారికి టీకాలు ఇప్పించి పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రసవం కోసం బనిగండ్లపాడు ప్రభుత్వానికి వచ్చే కృషి చేయాలని సూచించారు. హెచ్‌ఈవో సదాశివరావు, సూపర్‌వైజర్లు కే.వెంకటేశ్వరరావు, వేణుగోపాల్, లతాశ్రీ, హెల్త్‌అసిస్టెంట్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

కూసుమంచి, నవంబర్ 5: టీఎస్‌యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిలకల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా మండవ నర్సయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కూసుమంచిలో మంగళవారం జరిగిన యూనియన్ సభలో జిల్లా అధ్యక్షుడు జీవీ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయల సమస్యల పరిష్కారం కోసం తమ సంఘం పూర్తిగా పని చేస్తోందని అన్నారు. ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరావు, నాగలక్ష్మి, కోశాధికారిగా బాబూరావు, ఆడిటర్‌గా శ్రీనివాసరావు, మహిళా కార్యదర్శిగా పద్మలను ఎన్నుకున్నారు.

తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టండి: డీఏవో

కూసుమంచి, నవంబర్ 5: మిర్చి, పత్తి, వేరుశనగ పంటలు ఇటీవల కాలంలో తెగుళ్ల భారిన పడుతున్నాయని డీఏవో పుల్లయ్య అన్నారు. ఈ తెగుళ్ల నివారణకు వెంటనే తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. లేకుంటే పంట నష్టం జరిగే ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. కాబట్టి రైతులు తక్షణ తిగిన మందులు వినియోగించి నష్టాన్ని తగ్గించాలని సూచించారు. కూసుమంచి మండలంలో మంగళవారం పర్యటించిన ఆయన.. లాల్‌సింగ్‌తండా, సంధ్యతండా, గైగోళ్లపల్లి గ్రామాల్లోని పంటల పొలాలను పరిశీలించారు. ఇటీవల మిర్చి తోటలకు వేరు, కాండం కుళ్లు; పత్తిలో, వేరుశనగలో తెగుళ్లను గుర్తించామని అన్నారు. వేరుశనగలో లద్దెపురుగుల నివారణకు నోవాల్యూరాన్ 300 మిల్లీ లీటర్లు,లేదా ఫ్లూబెండమైడ్ 40మిల్లీ లీటర్లను 200 లీటర్ల నీటికి కలిపి ఎకరాకు సరిపడా పిచికారీ చేయాలని సూచించారు. విషపు ఎర్రలను వాడడం వల్ల కూడా లద్దెపురుగును నివారించవచ్చునని అన్నారు. దీని నివారణకు తౌడు, బెల్లం, మోనోక్రోటోఫాస్ కలిపి ఉండలుగా చేసి పులుగులకు వేయాలని సూచించారు. మిర్చి, పత్తి పంటల్లో సోకిన తెగుళ్ల నివారణ కోం వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించి సూచనలను పొందాలని అన్నారు. ఏఈవో రామడుగు వాణి, ఏఈవో మానస తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం పన్నులు వసూలు చేయాలి: డీపీవో

ముదిగొండ, నవంబర్ 5: గ్రామ పంచాయతీల్లో వంద శాతం పన్నులు వసూలు చేయాలని డీపీవో ఆశాలత.. సిబ్బందిని ఆదేశించారు. ముదిగొండ మండలంలో మంగళవారం పర్యటించిన ఆమె.. ముదిగొండతోపాటు న్యాలక్ష్మీపురం, సువర్ణాపురం గ్రామాల పంచాయతీ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పారిశుధ్య పనులు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. జనన మరణాల రికార్డులను పంచాయతీ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. నీటి సరఫరా పర్యవేక్షించాలని, నీరు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తరువాత ఆయా పంచాయతీల్లో రికార్డులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డీఎల్పీవో రాంబాబు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్లో 265 మంది ఎన్యూమరేటర్లు

ఖమ్మం రూరల్, నవంబర్ 5: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ ఖమ్మం రూరల్ మండలంలో బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ సర్వే కోసం మండలానికి 265 మంది ఎన్యూమరేటర్లను అధికారులు నియమించారు. 32 పంచాయతీల్లో 35 వేల కుటుంబాలను వీరు సర్వే చేయనున్నారు. ప్రతి 15 కుటుంబాలకు ఒకరు చొప్పున ఎన్యూమరేటర్లను కేటాయించారు.

రాష్ట్రస్థాయిలో సత్తాచాటిన న్యూఇరా విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 5 : నగరంలోని న్యూఇరా పాఠశాలకు చెందిన విద్యార్థులు యూసీఎఎస్ రాష్ట్రస్థాయి అబాకస్ మ్యాథమేటిక్స్ పోటీల్లో సత్తాచాటినట్లు పాఠశాల చైర్మన్ ఇంజం వెంకటరమణారావు తెలిపారు. అర్జున్, ఆరాధ్య, స్నేహిత ప్రతిభ కనబర్చారన్నారు. విద్యార్థులను డైరెక్టర్ పీ భూమేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సత్తుపల్లి, నవంబర్ 5: సత్తుపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని సత్తు